తేది: 23.05.2018

# పత్రికా ప్రకటన

## (ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పీజీ సెట్ - 2018)

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పీజీ సెట్-2018 (ANUPGCET-2018) కౌన్సిలింగ్ ప్రక్రియ మే 31, నుండి జూన్ 2 వరకు వెబ్ కౌన్సిలింగ్ ద్వారా నిర్వహించబడుతుంది. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియను రెండు కేంద్రాలు అనగా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఆన్‌లైన్ కౌన్సిలింగ్ సెంటర్, నాగార్జున నగర్, గుంటూరు మరియు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ పీజీ క్యాంపస్, ఒంగోలులో జరుగును.

స్పెషల్ కేటగిరీ రిజర్వేషన్ కౌన్సిలింగ్‌ను జూన్ 3, 2018 వ తేదిన ఉదయం 9 గంటలకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఆన్‌లైన్ కౌన్సిలింగ్ సెంటర్, నాగార్జున నగర్, గుంటూరు నందు మాత్రమే అన్ని పీజీ కోర్సులకు సంబంధించిన ఎన్‌సిసి / క్యాప్ / పిహెచ్ / స్పోర్ట్స్ ల వంటి స్పెషల్ కేటగిరి లకు నిర్వహించబడును.

మొదటి విడత వెబ్ కౌన్సిలింగ్ ప్రక్రియలో భాగంగా మే 31 నుండి జూన్ 2 వరకు గుంటూరు మరియు ఒంగోలు కేంద్రాలలో సర్టిఫికేట్ వెరిఫికేషన్ తో పాటు జూన్ 1 నుండి 5 వ తేది వరకు వెబ్ ఆప్షన్స్ ప్రక్రియను నిర్వహించి జూన్ 8, 2018 వ తేదీన సీట్ల కేటాయింపు జరుగును. మొదటి విడత కౌన్సిలింగ్ లో సీటు పొందిన విద్యార్థులు జూన్ 8 నుండి 12 వ తేదీ వరకు కోర్సు ఫీజును ఆన్‌లైన్‌లో చెల్లించవలెనని డైరక్టర్ యమ్. రామిరెడ్డి గారు తెలిపారు. కౌన్సిలింగ్ హాల్‌లో ముందుగా రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ఓసి / బిసి విద్యార్థులకు రూ.1,100/- ఎస్.సి / ఎస్.టి విద్యార్థులకు రూ.550/- ప్రాసెసింగ్ ఫీజుగా నిర్ణయించడం జరిగినది.

**మొదటి విడత వెబ్ కౌన్సిలింగ్ వివరములు:**

| తేది | సమయం | కౌన్సిలింగ్ హాల్ 1 | కౌన్సిలింగ్ హాల్ 2 |
|---|---|---|---|
| 31.05.2018 | ఉ॥ 9 గం॥ | 105-కెమికల్ సైన్స్‌స్ (ర్యాంక్ 1 నుండి 600 వరకు) | 104-స్టాటిస్టిక్స్ (ర్యాంక్ 1 నుండి 254) |
| | మ॥ 2 గం॥ | 105-కెమికల్ సైన్స్‌స్ (ర్యాంక్ 601 నుండి 1354 వరకు) | 106-జియాలజీ (ర్యాంక్ 1 నుండి 20) |
| | | | 114-ఎడ్యుకేషన్ (ర్యాంక్ 1 నుండి 70) |
| 01.06.2018 | ఉ॥ 9 గం॥ | 102-ఫిజికల్ సైన్స్‌స్ (ర్యాంక్ 1 నుండి 560 వరకు) | 108-సోషల్ సైన్స్‌స్ (ర్యాంక్ 1 నుండి 488) |
| | మ॥ 2 గం॥ | 101-లైఫ్ సైన్స్‌స్ (ర్యాంక్ 1 నుండి 1032 వరకు) | 109-ఇంగ్లీష్ (ర్యాంక్ 1 నుండి 185) |
| 02.06.2018 | ఉ॥ 9 గం॥ | 103-మ్యాథమెటికల్ సైన్స్‌స్ (ర్యాంక్ 1 నుండి 600 వరకు) | 113-కామర్స్ (ర్యాంక్ 1 నుండి 644) |
| | మ॥ 2 గం॥ | 103-మ్యాథమెటికల్ సైన్స్‌స్ (ర్యాంక్ 601 నుండి 1297 వరకు) | 112-తెలుగు (ర్యాంక్ 1 నుండి 95) |

పైన తెలిపిన షెడ్యూల్ ప్రకారం విద్యార్థులు 1 గంట ముందు గానే కౌన్సిలింగ్ సెంటర్‌కు చేరుకోవాలి. ఆ తరువాత కౌన్సిలింగ్ సిబ్బంది ఇచ్చే సూచనల ప్రకారం రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించిన తరువాత రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయించాలి. ఆ తరువాత విద్యార్థులు ఏఎన్‌యు పీజీ సెట్-2018 ర్యాంక్ కార్డు, హాల్ టికెట్, ధరఖాస్తు, **ఒరిజినల్స్-డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికేట్, డిగ్రీ మూడు సంవత్సరాల మార్క్‌లిస్టులు, డిగ్రీ టీసీ, స్టడీ సర్టిఫికేట్స్, 10వ తరగతి మరియు ఇంటర్మీడియెట్ మార్క్‌లిస్టులు, నివాస ధృవీకరణ పత్రము, కుల ధృవీకరణ పత్రము, ఆదాయ ధృవీకరణ పత్రము (మీ సేవ నుండి 2018 వ సంవత్సరములో తీసుకొని ఉండాలి) లేదా తెల్ల రేషన్ కార్డు**, ఇతరములతో పాటు 2 సెట్ల జిరాక్స్‌లు మరియు 2 పాస్‌పోర్ట్ ఫోటోలను సబ్మిట్ చేయాలి.

(పేజీ త్రిప్పి చూడుము)

ఆ తరువాత కౌన్సిలింగ్ సిబ్బంది ఇచ్చే రిసిప్ట్ ఆఫ్ సర్టిఫికేట్ పత్రము, వెబ్ ఆప్షన్స్ ప్రక్రియకు లాగిన్ అవ్వడానికి స్క్రాచ్ కార్డును ఇస్తారు. ఆప్షన్స్‌ను షెడ్యూల్ ప్రకారం స్క్రాచ్ కార్డుతో **www.anudoa.in** వెబ్‌సైట్ నందు లాగిన్ అయి విద్యార్థులకు నచ్చిన విధంగా వారి విద్యార్హతలను బట్టి ఆయా కళాశాలలను, కోర్సులను (అపరిమితంగా) ఎంచుకోవచ్చు. ఆప్షన్స్ ప్రక్రియ ముగియగానే విద్యార్థుల అర్హతల ప్రకారం విద్యార్థులకు కళాశాలలను కేటాయించడం జరుగుతుంది. విద్యార్థులకు వచ్చిన కళాశాల నచ్చినట్లైతే ఆ సంబంధిత కోర్సు ఫీజును ఆన్‌లైన్‌లో **ఎస్.బి.ఐ ఐ** కలెక్ట్ వెబ్‌సైట్‌లో విద్యార్థుల వివరములను నింపి నెట్ బ్యాంకింగ్ / క్రెడిట్ కార్డు / డెబిట్ కార్డులతో చెల్లించాలి. అలా చెల్లించడం వీలుకాని పక్షములో **ఎస్.బి.ఐ ఐ** కలెక్ట్ వెబ్‌సైట్‌లోనే వివరములను పొందుపరచి చలానాను డౌన్‌లోడ్ చేసుకొని ఏదైనా ఎస్.బి.ఐ శాఖలో కోర్సు ఫీజును చెల్లించాలి. కోర్సు ఫీజును చెల్లించిన తరువాత అడ్మిషన్ పత్రమును వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకొని సంబంధిత కళాశాలలో వెంటనే చేరాలి. అలా చేరిన విద్యార్థులకు మాత్రమే ఆయా కళాశాలలో సీటు రిజర్వు చేసుకున్నట్లుగా ఉంటుంది. మొదటి విడతలో వచ్చిన కళాశాల ఇష్టం లేకపోతే ఆ కళాశాలకు వెళ్ళకుండా ఉండి రెండవ విడత కౌన్సిలింగ్ వరకు వేచి ఉన్నట్లేతే మొదటి విడతలో వచ్చిన కళాశాలలోని సీటు మీద ఎటువంటి హక్కు ఉండదు. రెండవ విడత కౌన్సిలింగ్ షెడ్యూల్ ప్రకారం పైన తెలిపిన విధముగానే చేయవలెను.

**గమనిక:** స్పెషల్ రిజర్వేషన్ కేటగిరి విద్యార్థులు ఎన్.సి.సి, / క్యాప్ / స్పోర్ట్స్ / పి.హెచ్., సర్టిఫికేట్స్‌ని అదనంగా ఇవ్వవలెను.

ఇతర వివరములకు డైరక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ కార్యాలయ మొబైల్ నంబర్లు 9440258822 /9440258811 మరియు ల్యాండ్‌లైన్ నెంబర్లు 0863-2346138 / 171 లను సంప్రదించగలరు. మరిన్ని వివరములకు **www.anudoa.in** వెబ్‌సైట్ ను సందర్శించగలరు.

సం/-

డైరెక్టర్

డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్